



## ఏఎస్‌పేట దర్గాను దర్శించిన విదేశీ భక్తులు



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రహమతాబాద్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ దర్గాను బుధవారం విదేశీ భక్తులు సందర్శించుకున్నారు. సంగం మండలానికి చెందిన నరేష్ ఉద్యోగం కొరకు జర్మనీలో స్థిరపడగా అదే కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న బెల్జియంకు చెందిన దిండియా, జర్మనీకి చెందిన ఏరూన్‌లు స్నేహమయ్యారు. నరేష్ గురువారం జరిగే తన పెళ్ళికి ఇద్దరు విదేశీయ స్నేహితులను ఆహ్వానించగా వారు పెళ్ళికొరకు సంగం వచ్చి పెళ్ళికి ముందు ఏఎస్‌పేట దర్గాదర్శనానికి వస్తున్న నరేష్‌తోపాటు ఆ విదేశీ భక్తులు దర్గాను దర్శించుకొని సంతోషం వ్యక్తం చేశారు. దర్గాకు వచ్చిన విదేశీ భక్తులను స్థానికులు ఆసక్తిగా చూశారు.

## రాష్ట్ర ఐటీడీపీ పార్లమెంటు ఇన్‌చార్జ్‌లతో నారాయణ సమావేశం



**నెల్లూరు సెప్టెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు ఐటీడీపీ ఇన్‌చార్జ్ నేతలతో భవిష్యత్తుకి గ్యారెంటీ ఔట్ రీచ్ శిక్షణ తరగతులపై తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ బుధవారం నారాయణ మెడికల్ కళాశాలలోని క్యాంపు కార్యాలయంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో టెక్నికల్ ఇబ్బందులపై ఆరా తీసి పరిష్కరించే ప్రయత్నం చేశారు. మండలానికి ఒకరోజు చొప్పున ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. తరగతుల్లో అన్ని రకాల సందేహాలు నివృత్తి అయ్యేలా చూడాలని లీడర్లకు సూచించారు. శిక్షణ తరగతులు కోసం పార్లమెంటుకి ఒక మొబైల్ ప్రొజెక్టర్ ఇస్తామని చెప్పారు. వీలైనంత త్వరగా శిక్షణ తరగతులు పూర్తి చేయాలని కోరారు. ప్రతినెల రెండవ వారం తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ముందుకెళ్ళాలని చెప్పారు. సంక్షేమ పథకాల గురించి కూడా అవగాహన కల్పించాలని ప్రజలకు మేనిఫెస్టోను చేరవేయాలని తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త** నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్2వ నెంబరు ప్లాట్ ఫారం ఉత్తరం వైపున సుమారు 70 సంవత్సరాల వ్యక్తి మృతి చెందాడని ప్రయాణికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గుర్తు తెలియని వ్యక్తి మృతి అనే కోణం కింద కేసు నమోదు చేసినట్లు రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ హరిచందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో మృతి చెందినట్లు భావిస్తున్నామని మృతదేహాన్ని శవపంచనామ కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు. మృతుడు శరీరం మీద తెలుపు రంగు చొక్కా, తెలుపు, పచ్చరంగు లుంగీ ధరించినట్లు ఆనవాళ్లు తెలిసిన వారు ఎవరైనా తమను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**ముత్తుకూరు, సెప్టెంబర్6, ప్రభాతవార్త** ఆదాని వరల్డ్ స్కూల్లో బుధవారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సిరియాల సత్యనారాయణ పేర్కొన్నారు. విద్యార్థులు భగవద్గీత శ్లోకాలతో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సంస్కృతి సంప్రదాయాదాలపై విద్యార్థుల్లో అవగాహన కలిగే విధంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఉట్టి మహోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్ని కృష్ణులు, గోపికల, విద్యార్థుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కృష్ణాష్టమి వేడుకలు ఎంతో సంబరంగా ఆదాని వరల్డ్ స్కూల్లో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు



**కావలి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** ప్రజా సమస్యలపై గొంతెత్తి నిరసనలు తెలిపిన ప్రతిపక్ష పార్టీ నాయకులపై అధికారులు అక్రమంగా కేసులు బనాయించడం దుర్మార్గపు చర్య అని ప్రజాస్వామ్యిక వేదిక నేతలు తెలిపారు. అక్రమ కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఆ అధికారులపై మేము కూడా ప్రైవేట్ కేసులు వేసేందుకు సిద్ధంగా వున్నామని హెచ్చరికలు చేశారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ కరవది భాస్కర్(సిపిఐయంయల్), వేదిక సభ్యులు చింతాల వెంకట్రావు(కాంగ్రెస్), పసుపులేటి పెంచలయ్య (సిపియం), జ్యోతిబాబురావు, దేవకుమార్(టిడిపి), అళహరి సుధాకర్(జనసేన), బలిజేపల్లి వెంకటేశ్వర్లు (సిపిఐ), పసుపులేటి వెంకటేశ్వర్లు(పియస్‌ఆర్ ట్రస్ట్ సభ్యులు) మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం వస్తున్న ప్రతిపక్షాలపై అధికారులు అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ చేస్తున్న అవినీతి, దోపిడీలపై చర్యలు తీసుకోకపోగా వాటిని ప్రశ్నిస్తున్న తమపై తప్పుడు కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడడం, సమాజంలో జరుగుతున్న అవినీతి, దోపిడీలు ప్రశ్నించడం ప్రతిపక్షాలుగా తమ విధి అన్నారు. అటువంటి మాపై అధికారులే కక్షపూరితంగా కేసులు బనాయించడం చూస్తుంటే దోపిడీని, అవినీతిని సమర్ధించడమేనన్నారు. సహజ వనరులను దోపిడీ చేస్తున్న, పర్యావరణాన్ని విధ్వంసం చేస్తున్న, దళితులపై దాడులు చేస్తున్న వారికి ఎందుకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ప్రశ్నించారు. దోపిడీకి, అవినీతికి పాల్పడుతున్న వారి నుండి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని ప్రజలు, ప్రతిపక్షాలపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన అధికారులు దోపిడీదారులకు, అవినీతిపరులకు అండగా వుండడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. అధికార పార్టీ రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే దానిని తొలగించమని అడిగితే అధికారులు స్పందించకపోతే, ఎదుట వారు ఫ్లెక్సీ వేసారని వారిపై కేసులు బనాయించడం సిగ్గుచేటన్నారు. ఫ్లెక్సీలు కట్టుకొని పోస్టర్లు అంటించుకుని జీవనం సాగించే దళిత కూలీలపై అక్రమంగా కేసులు బనాయించి విచక్షణారహితంగా చావబాది దోపిడీదారుల, అవినీతిపరుల మెప్పుపొందడం బాధాకరమన్నారు. చివరకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన స్థాయిని మరిచి దిగజారి కూలీలపై అక్రమ కేసులు పెట్టించి పోలీసుల చేత చితకబాదించిన వైనం క్షమించరానిదన్నారు. వెంటనే దళిత కూలీలపై విచక్షణారహితంగా చావబాదిన పోలీస్ అధికారులపై. అక్రమ కేసులు బనాయించిన మున్సిపల్ అధికారులపై క్రిమినల్ కేసులు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత కూలీలు అవమానంగా భావించి వారు ఏమైనా చేసుకోకూడనిది ఏమైనా చేసుకుంటే అందుకు కావలి ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు బాధ్యత వహించాల్సి వుంటుందని హెచ్చరించారు. దళితులను వేధించడం, ఆత్మహత్యకు పాల్పడేటట్లుగా చేయడం పోలీస్ అధికారులకు ఆనవాయితీగా మారిందన్నారు. దుగ్గిరాల కరుణాకర్, పైడి హర్షల వంటి దుస్సంఘటలకు తావిచ్చేలా అధికారుల వైఖరి వుందన్నారు. ప్రజలపై, ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు బనాయిస్తున్న అధికారులపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, వ్యక్తిగతంగా అధికారులపై కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరికలు చేశారు. దోపిడీదారుల నుండి, అవినీతిపరుల నుండి అక్రమంగా సంపాదించి బలిసిన అధికారులపై అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేస్తామన్నారు. అధికార పార్టీ దోపిడీకి, అవినీతికి వత్తాసు పలికిన అనేక మంది ఐఎఎస్ అధికారులే జైళ్ళ పాలైన విషయాలు కావలి అధికారులు దృష్టిలో వుంచుకొని ప్రవర్తించాలని హితవు పలికారు. కావలి ఎమ్మెల్యే చేస్తున్న సహజ వనరుల దోపిడీ, అవినీతి, దళితు లపై దాడులకు వత్తాసు పలుకుతున్న అధికారులు కావలికి పెద్ద శాపంగా మారారని తెలిపారు. వీరిపై చట్టపంమైన చర్యలకు వేదిక సిద్ధపడుతుందన్నారు. సిపిఐ కార్యదర్శి నాగరాజు, టిడిపి నాయకులు నారాయణ, సునీల్, వేణు, సయ్యద్ అబ్దుల్ హాఫీజ్, జనసేన నాయకులు గడే నాగార్జున, ప్రవీణ్ పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త** వేదాయపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో సుమారు 35సంవత్సరాల వ్యక్తి మృతి చెందాడనే సమాచారంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి అనంతరం రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ హరిచందన మాట్లాడుతూ మృతుడు ఆత్మహత్య చేసుకోవాలని ఉద్దేశంతోనే తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి తీవ్రగాయాలు అవడంతో మృతిచెందాడని తెలిపారు. మృతదేహం కుడి చేతిపై యువన్ అని ఎడమ చేతిపై తల్లి బిడ్డ పచ్చబొట్లు ఉన్నాయని ఈ ఆనవాళ్లు తెలిసిన వారు సంప్రదించాలని కోరారు. మృతదేహాన్ని శవపంచనామ కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఎబిసిడబ్ల్యూ



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఎబిసి డబ్ల్యూ శ్రీదేవి బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యేకి అడ్వైజరీ కమిటి గురించి వివరించారు. ఎమ్మెల్యే అందుకు సుముఖత చూపుతు పూర్తి స్ధాయిలో వివరాలు తీసుకొని రావలని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో సంక్షేమాధికారులు దయాకర్, రమణయ్య, విజయలక్ష్మీ ఉన్నారు.

# అటవీ భూముల్లో అడ్డుఅదుపు లేకుండా తెల్లరాయి తవ్వకాలు





### - వాహనాలు సీజ్ చేసిన అధికారులు

**సైదాపురం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త** మండల పరిధిలోని తుమ్మలతలుపూరు గ్రామ అటవీ భూముల్లో అడ్డుఅదుపు లేకుండా యధేచ్ఛగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న వాహనాలను నెల్లూరు ఫారెస్టు రేంజర్ ఎస్.మాల్యాద్రి తన సిబ్బందితో కలిసి బుధవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించి జేసీబీ, టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రేంజర్ మాల్యాద్రి మాట్లాడుతూ తుమ్మలతలుపూరు గ్రామ సమీపంలో ఉన్న అటవీ భూముల్లో కొంత మంది వ్యక్తులు యంత్రాలతో అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం అందడంతో జిల్లా అటవీశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి బుధవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించి ఒక జేసీబీ, ఒక్క టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని జిల్లా అటవీశాఖ కార్యాలయానికి తరలించడం జరిగిందని తెలిపారు. అటవీ భూముల్లో ఖనిజ సంపదను ఎవరైనా కొల్లకొడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో మర్లపూడి సెక్షన్ అధికారి అమీనయ, బీట్ అధికారులు రవిశేఖర్, రఫీ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. అయితే అటవీభూముల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాలు వ్యవహారంలో స్థానికంగా ఉన్న కొంతమంది ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూపాయి కూడా రాయితీ చెల్లించకుండా విలువైన ఖనిజాని బయట ప్రాంతాలకు తరలిస్తున్నారని పలు ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఓ దశలో వాహనాలు వదిలేయాలని మంత్రి అనుచరులమంటూ మనుబోలు మండలానికి చెందిన ఓ నాయకుడు, ప్రజాప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తెచ్చినట్టు సమాచారం.

# భక్తి శ్రద్ధలతో శ్రీ అంకమ్మతల్లి జలాధి,క్షీరాధి,పుష్పాధివాసం

### నేడు అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట



**కందుకూరు, సెప్టెంబర్6, ప్రభాతవార్త** కందుకూరు శ్రీశ్రీశ్రీ అంకమ్మతల్లి దేవాలయ నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పట్టణంలో అంగరంగవైభవంగా జరుగుతుంది. గురువారం జరగనున్న అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా దాదాపు 20వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారి నూతన విగ్రహానికి జలాధి, క్షీరాధి, పుష్పాధి నవధాన్యాలతో కూడాన ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేలాది మంది భక్తులు వారి యొక్క శక్తి కొలది అమ్మవారికి పుష్పం, పత్రం, తోయం సమర్పించుకుని అమ్మవారి నూతన విగ్రహాన్ని చూచి పరవశం చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి గత రెండు రోజులుగా శ్రీశ్రీశ్రీ అంకమ్మతల్లి దేవాలయంలోనే ఉంటూ పూజాది కార్యక్రమాలను ఆయన ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియోజకవర్గ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కందుకూరు పట్టణంలో ఎన్నడూ లేని విధంగా కనివిని ఎరుగనటువంటి రీతిలో శ్రీశ్రీ అంకమ్మతల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా అత్యంత నియమనిష్టలతో ఆగమ శాస్త్రోనుసారం జరుగుతుండడం పట్టణ ప్రజలకు ఆనందోత్సాహాలను కలుగచేస్తుంది. పట్టణంలో అనేకమంది భక్తులు తమ వృత్తులను సైతం పక్కనపెట్టి అమ్మవారిని దర్శించుటకు ఆసక్తి చూపుతున్నారు. కందుకూరు పట్టణం నుండి వివిధ వ్యాపకాలపై ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశ్యాలకు వెళ్లినటువంటి కందుకూరు పట్టణ వాసులు అమ్మవారి విగ్రహ ప్రతిష్టను కనులారా చూచి తరించాలనేటువంటి బృహత్ సంకల్పంతో కందుకూరు తిరిగి వస్తున్నారు. గ్రామదేవత శ్రీ అంకమ్మతల్లి ప్రతిష్టా కార్యక్రమం పెద్ద పండుగ వాతావరణం నెలకొల్పిందని చెప్పాలి. దీనికి సంబంధించి భక్తులు కూడా అమ్మవారిని భక్తి శ్రద్ధలతో అచంచల విశ్వాసంతో విరాళాలను విరివిగా ఇస్తున్నారు. ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి కమిటీ బాధ్యులు యొక్క సహకారంతో పట్టణ ప్రజలు భక్తులు, దాతల యొక్క తోడ్పాటుతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అంగరంగవైభవంగా జరుగనున్నది.

# అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్టకు తొలగిన అడ్డంకులు

**కందుకూరు, సెప్టెంబర్6, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని పురాతన శ్రీ అంకమ్మతల్లి గుడి పున:నిర్మాణపనులు పూర్తయ్యాయి. గురువారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరుగనున్నది. ఇందుకోసం పట్టణంలో గత రెండురోజులుగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో పురాతనమైన ఇప్పటిదాకా గుడిలో అమ్మవారు పూజలందుకున్న పాతవిగ్రహాన్ని కొత్త గుడిలో పెట్టాలని కోరుతూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై వాదనలు జరిగాయి. బుధవారం రోజు హైకోర్టు తీర్పు వెలువడించింది. ప్రజాభిప్రాయం, దేవాదాయశాఖ అధికారుల వివరణ తదితర అంశాలను హైకోర్టు పరిగణలోకి తీసుకుని గర్భాలయంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పిటీషన్‌ను తోసిపుచ్చింది. దీంతో కార్యక్రమానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా తొలగిపోయాయి. కాగా గత రెండేళ్ల క్రితం శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి ఎంతో పురాతనమైన ఈ ఆలయాన్ని పున:నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో వందలాది మంది తమవంతు విరాళాలు అందించారు. కోట్లాది రూపాయల వ్యయంతో గుడి పున:నిర్మాణం జరిగింది. ఇందులో భాగంగా ప్రజలు, గత ఆచార వంతులు, దేవాలయ పెద్దలు, పండితులఅభిప్రాయాలను పలుసార్లు సమావేశ పరిచి చర్చించారు. వారి సూచనల మేరకు ఆలయ పున:నిర్మాణం వైభవోపేతంగా జరిగింది. ఇదే సందర్భంలో పాత విగ్రహాన్ని ఏమి చేయాలనే అంశంపై బహిరంగ ప్రకటన చేశారు. దీనిపై సూచనలు, సలహాలు ఇవ్వాలని మహీధర్‌రెడ్డితో పాటు పలువురు పున:నిర్మాణ కమిటీసభ్యులు అభ్యర్థించారు. ఇందులో భాగంగా గత ఏడాది క్రితం పలు సమావేశాలు నిర్వహించారు. అనంతరం అగమ్యశాస్త్ర పండితులను నివేదిక కోరారు. వారి సూచనలు, సలహాల మేరకు కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. లక్షలాది రూపాయల వ్యయంతో కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు జరిగాయి. ఈ సందర్భంలో కొందరు వ్యక్తులు సమావేశానికి హాజరు కాకుండా నెల క్రితం కోర్టును ఆశ్రయించడం జరిగింది. 5వ తేదీన వాదనలు ఉండగా కోర్టు దేవాదాయశాఖ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంది. దీంతో దేవాదాయశాఖ అధికారులు ప్రజల అభిప్రాయం, దాతలు, పూర్వీకుల సాంప్రదాయం, అగమ్య శాస్త్ర పండితులు సూచనలు, సలహాల మేరకు కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు దేవాదాయశాఖ హైకోర్టుకు నివేదించింది. దీంతో న్యాయమూర్తి ఏకీభవించి గర్భగుడిలో కొత్త విగ్రహాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. పిటీషన్ వాదనను తోసిపుచ్చారు. దీంతో గురువారం అత్యంత వైభవంగా శ్రీ అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఏర్పాటు చేశారు.

# వైసిపి నాయకులు డైవర్షన్ పాలిటిక్స్‌ను మానుకోవాలి



**నెల్లూరు, సెప్టెంబరు6 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలో వైపాకా ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి డైవర్షన్ పాలిటిక్స్‌ను చేస్తుందని జనసేన జిల్లా అధ్యక్షులు మను క్రాంత్‌చెన్నారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో సహా కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతిపక్ష పార్టీలను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు తప్పప్రజా సమస్యల పరిష్కారానికి వారికి చిత్తశుద్ది లేదని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు తదితర వాటిపై తమ పార్టీ నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. తాము చేపడుతున్న ప్రజా వ్యతిరేఖ పోరాటాలకి తోడు తాము ప్రశ్నిస్తున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక వ్యక్తిగత విమర్శలు చేస్తు కాలం వెళ్లదీస్తున్నారన్నారు. నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఈ నాలుగేళ్లలో ప్రజలకు చేసిన మంచి ఏమిట చెప్పాలని డిమాండ్ చేశారు. చేసినమంచి ఏమీ లేక డవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రెస్‌మీట్ పెటి తమ నాయకులను విమర్శించటం సరైన పద్దతి కాదన్నారు. చంద్రబాబు నాయుడుకు ఐటి నోటీసులు వస్తే తెలుగుదేశం నాయకులు సమాధానం ఇస్తారని, ఇందులో జనసేన పార్టీకి ఉన్న సంభందం ఏంటో తమకు అర్థం కావటం లేదన్నారు. ఇటువంటి కుటిల ఆరోపణలను తాము త్రీవంగా ఖండిస్తున్నామన్నారు. స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై లెఖకు మించిన కేసులు ఉన్నాయని 16నెలలకు పైగాజైలు జీవితం గడిపాడని గుర్తుచేశారు. ప్రస్తుతం బెయిల్‌పై బయట తిరుగుతున్నారని వైకాపా నాయకులు మర్చిపోయారని దుయ్యబట్టారు. సిపిఎస్‌ను రద్దుచేస్తామని, మధ్యపానం ఎత్తి వేస్తామని ప్రగల్భాలు పలికిన వైకాపా ఇప్పుడు ఆ ఊసే ఎత్తటం లేదన్నారు. అనంతరం నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు తమ నాయకులను ప్రశ్నించే ముందు 3 సంవత్సరాలు మంత్రిగా 9ఏళ్లకుపైగా ఎమ్మెల్యేగా ఉన్న అనిల్ నగర వాసులకు చేసిన మంచి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇటువంటి నీతిమాలిన రాజకీయాలు మానుకోకపోతే రానున్న ఎన్నికలో సరైన గుణపాటం చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుందరరామిరెడ్డి, ఉదయ్ ప్రవీణ్, అజయ్‌బాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రూ 2.35 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు



**వింజమూరు, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** శ్రీవింధ్యపరమేశ్వరి అమ్మవారిఆలయ అభివృద్ధికి అటవీశాఖ ఆధ్వర్యంలో టెంపుల్ ఎకో పార్క్ నిర్మాణంలో భాగంగా 2.35కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపినట్లు జిల్లా అటవీశాఖ అధికారి ఎ.చంద్రశేఖర్‌రావ్ తెలిపారు. బుధవారం వింజమూరుకు వచ్చిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పెంచలయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన అటవీశాఖ ఆధ్వర్యంలో సాగుచేస్తున్న ఎర్రచందనంను, 20హెక్టార్లలో సాగు చేస్తున్న కలప మొక్కలు పెంపకాన్ని పరిశీలించారు. అనంతరం రాష్ట్ర రైతు సాధికారిత సంస్థ కోఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్‌రెడ్డితో కలసి వింజేటమ్మను దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ వింజేటమ్మ ఆలయ అభివృద్ధికి స్థానిక నివాసి అయిన కర్నాటి ప్రభాకర్‌రెడ్డి అభ్యర్ధన మేరకు రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గతంలో ఈ ప్రాంతాన్ని పరిశీలించి ఆలయ అభివృద్ధికి నివేదికలు పంపామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నిధులు మంజూరు చేస్తారన్నారు. ఈప్రాంతానికి అవసరమైన రహదారి , ఆలయ అభివృద్ధి చేస్తారన్నారు. సిఎస్‌ఆర్ ఫండ్ ద్వారా భక్తులు కొండ చుట్టూ తిరిగేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. అటవీ అభివృద్ధి, జంతు ప్రాణ రక్షణ, పర్యావరణ పరిరక్షణ ను పరిగణలోకి తీసుకొని ఈప్రాంతంలో లోటస్‌పాండ్, రెస్టారెంట్, యోగాసెంటర్, ట్రాకింగ్, చిల్డ్రన్‌పార్క్, రీసార్ట్స్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు . ఈఆలయ చరిత్రను అమ్మవారిని దర్శించుకునే భక్తుల వివరాలను పూర్తిస్థాయిలో సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించడం తో దేవాలయ అభివృద్ధికి కావాల్సిన వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఆలయం ముందువైపున నక్షత్రవనం ఏర్పాటు చేస్తామన్నారు. ఫారెస్ట్ సమీపంలోని నీటి నిల్వ కోసం చెక్‌డ్యామ్‌లు, నీటికుంటలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరిస్తే ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. డిఆర్‌ఒ కె.రామకొండారెడ్డి, సిబ్బంది శ్రీనివాసులు, ప్రసాద్‌బాబు, , పండరీనాథ్, పెంచలయ్య, మహేష్, యల్లయ్య, ఆలయ నిర్వాహకులు కె.కొండారెడ్డి, డి.కొండారెడ్డి, వైసిపి నాయకులు పల్లాల కొండారెడ్డి, గూడా చంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## బోగోలులో కృష్ణాష్టమి వేడుకలు

**బిట్రగుంట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండలంలో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో, బోగోలు యాదవపాళెంలోనూ, బోగోలు రాజ వీధిలోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న షిర్డీ సాయిబాబా మందిరంలో వేడుకలు నిర్వహించారు.షిర్డీ సాయిబాబా మందిరంలో ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

## వార్డు వాలంటీర్ ఆకస్మిక మృతి



**బిట్రగుంట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండలం ఉమామహేశ్వరపురం పంచాయతీలో వార్డు వాలంటీర్‌గా పనిచేస్తున్న పి.రమేష్(25) బుధవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. వార్డు వాలంటీర్ మృతికి గ్రామ సర్పంచ్ ఇస్సారపు సావిత్రి, సచివాలయ సిబ్బంది సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఉన్నత పాఠశాలలో వేగంగా చదును చేసే పనులు



**బిట్రగుంట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠ శాల ప్రాంగణంలో బుధవారం గ్రావెల్‌ని చదును చేసే కార్యక్రమాలు వేగవంతంగా నిర్వహించారు. గతంలో కొద్దిపాటి వర్షాలకే హైస్కూలు ప్రాంగణంలో వర్షపు నీరు నిలుస్తుండటంతో విద్యార్థులకు,ఉపాధ్యాయులకు తీవ్ర అసౌక ర్యంగా వుండేది. దీంతో బాలుర, బాలి కల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచే స్తున్న రవీంద్రనాథ్‌ఠాగూర్, గంగాధర్ స్థానిక స్థానిక ప్రజాప్ర తినిధులకు, పార్టీల నేతలకు తెలియజేయడంతో వారి దాతృత్వం,ఉపా ధ్యాయుల దాతృత్వంతో వర్షపు నీరు నిల్వకుండా గ్రావెల్ తోలి చదును చేసే కార్యక్రమాలను ముమ్మరం చేశారు.

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్దంగా ఉండాలి



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త** మండలంలోని మాచర్లవారిపాలెం సచివాలయంలో మాచర్ల వారిపాలెం, మల్లిఖార్జునపురం గ్రామ నాయకులు, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులతో సచివాలయ కమిటీ కన్వీనర్ తలమంచి సురేంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మనందరం అప్రమత్తంగా సమాయత్తంగా ఉండాలని, వాలంటీర్లు, గృహ సార ధులను కలుపుకొని ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు, గోవర్ధనన్న అభివృద్ధిని వివరించి చెప్పాలని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా మనమందరం అత్యధిక మెజార్టీతో గోవర్ధనన్నను గెలిపించి రుణం తీర్చుకోవాలని కోరారు.

## విశ్వతేజ పాఠశాల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**దుత్తలూరు(వరికుంటపాడు),సెప్టెంబర్ 6,ప్రభాతవార్త** : శ్రీ కృష్ణుని జన్మాష్టమిని పురస్కరించుకొని స్థానిక విశ్వతేజ పా ఠశాలలో ఘనంగా వేడుకలను నిర్వహించారు చిన్నారి విద్యార్థులు శ్రీ కృష్ణుడు,గోపికల వేషధారణలో అలరించారు.కృష్ణుడు కి ఎంతో ప్రీతి పాత్రమైన వెన్న కుండలలో ఉన్న వెన్న ముద్దలను చిన్ని కృష్ణులు దొంగిలించి తినడం వంటి కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.అలాగే చిన్నా రులు వివిధ రకాలు నృత్యాలు ఎంతో అలరించాయి.ఈ కార్యక్రమములో పాఠశాల కరస్పాడెంట్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బొల్లినేని రామారావు రాక

**వరికుంటపాడు,,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త** : మండంలోని ఇస్కపల్లి గ్రామంలో గురువారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ ప్రజా వేదిక కార్యక్రమము టిడిపి ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్,మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకటరామారావు అధ్యక్షతన జరుగుతుందనీ మండల పార్టీ అధ్యక్షులు చంద్రా మధుసూధన్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథిధులుగా మాజీ శాసన సభ్యుడు కంభం విజయరామిరెడ్డి,మాజీ జెడ్పి ఛైర్మన్ చెంచల బాబు యాదవ్ ,పరిశీలకులు వికాస్ హరికృష్ణ లు పాల్గొంటారన్నారు.కావున మండలంలోని నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మండల పార్టీ అధ్యక్షులు చంద్రా మధుసూధన్ రావు కోరారు.

## పాడి పశువుల పెంపకంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** : పాడి రైతులు తమ పశువుల పెంపకం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీ సుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని పార్లపల్లి తదితర ప్రాంతాల్లో బుధవారం పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతు లు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని రైతులు పూరి _స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పెయ్య దూడల పథకాన్ని ప్రవేశపెడుతుందని, వాటి ద్వారా మేలుజాతి పశు ఉత్పత్తికి రైతులు సహకరించాలన్నారు. అదేవిధంగా పశువులకు ఏమైనా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే అంబులెన్స్ సేవలను ఉచితంగా పొందవ చ్చని ఈ సందర్భంగా ఆయన రైతులకు వివరించారు. పశు వైద్యులు డాక్టర్ వాణి శంకర్, పశు సహాయ కులు , పాడి రైతులు ఉన్నారు.

## ఇషిత జన్మదినం సందర్భంగా పౌష్టికాహారం వితరణ

**నెల్లూరు సెప్టెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** వివేక్ కనస్ట్రక్షన్స్ అధినేత చలవాది వివేకానంద, శిరీషల కూమార్తె ఇషిత తొలి పుట్టినరోజు సందర్భంగా నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో ఉన్న ఎంఎస్‌ఆర్ స్పాస్టిక్స్ సెంటర్‌లో బుదవారం మానసిక వికలాంగ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా రూ.35వేలు విలువచేసే అహుజ మైక్‌సెట్‌ను ఆ సెంటర్ ప్రిన్సిపల్ గురునాథరావుకి అందచేశారు. యూత్ ఫర్ సేవా ఫౌండేషన్, ఎన్జీవో, నెల్లూరు వారి తరపున శ్రీఅమృత్, భగత్‌వారి మిత్రబృందం ద్వారా స్పాస్టిక్ సెంటర్లో అభ్యసించే అర్హత గల విద్యార్థులు 30మందికి బ్యాగులు, జామెంట్రీ బాక్సులు, డిక్షనరీలు, స్కేలు, స్కెచ్‌పెన్ కిట్లు, 5నోట్ పుస్తకాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ ఏసి మెంబర్లు దాసరి రాజేంద్రప్రసాద్, మలిరెడ్డి కోటారెడ్డి, బ్లడ్‌బ్యాంక్ కన్వీనర్ అజయ్‌బాబు, మెడికల్ షాప్ కన్వీనర్ మురళీకృష్ణ, బలరామయ్యనాయుడు ఉమామహేశ్వరి, సాయిరాం, బిఎంజి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణాకి శంకుస్దాపన చేసిన ఆనం



**సంగం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** వెంగారెడ్డిపాళెం గ్రామంలో తూర్పుహరిజనవాడలో జిల్లా పరిషత్ సాధారణ నిదులు 15 లక్షల రూపాయాలతో మంజూరు అయిన కమ్యూటి హాల్ నిర్మాణాకి గ్రామ సర్పంచ్,వైసిపి నాయ కులు ఆనం ప్రసాద్‌రెడ్డి శంకుస్దాపన చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అడిగిన వెంటనే ఈ భవనం మంజూరు చేశారని ఆమె కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటి హాల్ నిర్మాణం జరిగితే హరిజనవాడలో ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన పేర్కున్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి కూడా ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## అంధులకు నిత్యావసర వస్తువులు, బియ్యం, నగదు వితరణ

**కావలి రూరల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కె.మానస సహకారంతో స్థానిక కాలేరుగుంట సమీపంలో రోడ్డు పక్కన పట్టలతో ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న వృద్ధ అంధ యా చకుడు కన్నయ్యకు, ఇందిరానగర్‌లో వున్న మరో అంధ వృద్ధుడు ప్రాం చైజ్‌లకు నిత్యావసర వస్తువులు, బియ్యం, నగదును బుధవారం సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధా నోపాధ్యాయులు బి.కొండయ్య మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా ఇద్దరు అంధ వృద్ధులను దత్తత తీసుకుని ప్రతి నెల నిత్యావసర వస్తువులు, బియ్యం, నగదు వితరణ చేస్తున్న దాత మానసకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని తెలిపారు. సంస్థ సభ్యులు యం.అజిత్‌బాబు, వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రలు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** : కోవూరులోని కిడ్స్ వరల్డ్ ప్రీ స్కూల్‌లో కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా చిన్నారులు చేపట్టిన పలు రూపకాలు అలరింపజేశాయి. చిన్నారులు చిన్ని కృష్ణుడు, రాధ వేషాలు ధరించి తల్లిదండ్రులను మరింత ఆకట్టుకునేలా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకుంది. చిన్నారులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు, నృత్య రూపకాలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ భారతిలు మాట్లాడుతూ తమ పాఠశాలలో చిన్నారుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికి తీసేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వ హిస్తూనే ఉన్నామన్నారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## పడుగుపాడులో నా మట్టి - నా దేశం కార్యక్రమం



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** : కోవూరు మండలం పెద్దపడుగుపాడు గ్రామంలో బుధవారం నా మట్టి-నా దేశం కార్యక్రమాన్ని మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశానుసారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పురం దేశ్వరి పిలుపు మేరకు 75 స్వాతంత్ర్య దినోత్సవాలు పూర్తి చేసుకున్న ఆజాద్ కీ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపడుతు న్నామన్నారు. డిల్లీలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఇంటి నుంచి మట్టి, బియ్యాన్ని సేకరించి పంపే ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 15వ తేది వరకు కొనసాగుతుం దన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు పలు సూచనలు చేశా రు. ఈ కార్యక్రమంలో నేతలు జనార్థన్, బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నగేష్, ఉపాధ్యక్షుడు పెంచలరెడ్డి, బాలకృష్ణ, మల్లికార్జున, సాయి,. తదితరులు ఉన్నారు.

## వెంకయ్యకు నేతల నివాళి



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** : ఇనమడుగు గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైర్ సర్వీస్ డైరెక్టర్ డి. మురళీమోహన్ తండ్రి డి. వెంకయ్య ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు బుధవారం కుటుంబ సభ్యులను, ఉత్తర క్రియల కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి హాజరై వారిని పరామర్శించి వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యులు శ్రీలత, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఆనందరావుకు చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ వితరణ



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** : నెల్లూరు గావంధీనగర్‌లో నివాసం ఉంటున్న కె. ఆనందరావు గత రెండు సంవత్సరాల క్రితం కిడ్నీ వ్యాధికి గురై తీవ్రంగా బాధపడుతున్నారు. ఈ మేరకు సమాచారం తెలుసు కున్న చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ నేతలు తమవంతుగా బుధవారం రూ. 5 వేలను ఆనందరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు లక్ష్మీనారాయణ, ఏ. సుధాకర్, సీహెచ్ భాస్కర్, పి. శేషు, జి. పరంధామయ్య, బి. బాలాజీ, సోమా గోపాల్, వేణుగోపాలయ్య, సురేష్, తదితరులు ఉన్నారు.

## భారీ జనసందోహం మధ్య ఘనంగా మలిశెట్టి జన్మదిన వేడుకలు



**కావలి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కావలి మాజీ ఎయంసి చైర్మన్, నారా లోకేష్ యువగళం పాదయాత్ర అలంకార కమిటీ సభ్యులు మలిశెట్టి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు భారీ జనసందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి మలిశెట్టి వెంక టేశ్వర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సన్ని హితులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆయన అభిమానులు క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు.కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన మలిశెట్టి జన్మదిన వేడుకలతో మానస సెంటర్ కిక్కిరిసిపోయింది.తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి మలిశెట్టి చేత కేక్‌ను కట్ చేయించి దుశ్శాలువ, పూలమాల వేసి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాలేపాటి ప్రారంభించారు. అత్యధిక స్థాయిలో యువత, నాయకులు రక్తదానం చేశారు. టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉ పాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఆవుల రామకృష్ణ, ఏగూరి చంద్రశేఖర్, తటవర్తి వాసు, ఉప్పాలశ్రీనివాసులు, కోటయ్య, ప్రళయకావేరి మల్లికార్జున, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకర్లపాలెంలో తెదేపా ఇన్‌చార్జీ ఇంటూరి



**వలేటివారిపాలెం సెప్టెంబరు 6, ప్రభాతవార్త** మండలంలోని కాకర్లపాలెం నివాసి నల్లబోతుల వెంకటరావు కుమార్తె అఖిల వివాహోత్సవకార్యక్రమ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం కాకర్లపాలెం విచ్చేశారు .నాగేశ్వరరావుతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, సొసైటీ మాజీ అధ్యక్షుడు గుత్తా మహేశ్వరరావు,సీనియర్ అడ్వకేట్ ప్రగడ శ్రీనివాసులు,ఉపాధ్యాయసంఘనేత ముతకని హనుమంతరావు,తెదేపా సీనియర్ నేతలు వలేటి నరసింహం,యువనేత కాకుమాని హర్ష,మండల తెదేపా కోశాధికారి చెరువుపల్లి సాంబయ్య తదితరులు నూతన వధువు అఖిలను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నల్లబోతుల నరసింహం,మీనుగ అంకయ్య, మీనుగ మాల్యాద్రి,నల్లబోతుల అంకయ్య తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్దల నడుమ కృష్ణాష్టమి వేడుకలు



**సంగం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** సంగం మండలంలో కృష్ణాష్టమి వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు.చిన్నారులకు శ్రీకృష్ణుడు,గోపికల వేషాలు వేసి మురిసిపోయారు.శ్రీకృష్ణభగవానుడికి అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.కొన్ని గ్రామాలలో ప్రజలు ఉట్టి కొట్టి ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.

## సానుభూతి ఓటర్ల తొలగింపు పై ఫిర్యాదు



**ఆత్మకూరు,సెప్టెంబర్6,ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో దొంగ ఓట్ల చేర్పు తెలుగుదేశం సానుభూతి ఓటర్ల తొలగింపు ప్రక్రియ జరుగుతుందని దీనిపై ఇప్పటికే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి రేపు రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్న ఆనం రామనారాయణరెడ్డి మర్రిపాడు మండలంలో ఓ కార్యక్రమంలో పాల్గొని నెల్లూరుకు వెళుతూ మార్గమధ్యంలో ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని నెల్లూరుపాళెం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన వెంకటగిరి శాసనసభ్యులు , మాజీమంత్రి ఆనంరామనారాయణరెడ్డి దొంగ ఓట్ల చేర్పును తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్ల తొలగింపు ను సంగం మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న విషయం తెలిసిన నేడు వాటిని అడ్డుకున్నామని ఈ విషయమై ఎన్నికల కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## ఉదయనిధి స్టాలిన్‌కి సామాజిక ఉద్యమ అభినందనం



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** సనాతన ధర్మం అన్నది కాలానికి అనుగుణంగా మార్పులు చేసుకుంటూ పోవాలని, అలా కాకుండా పురాతన ధర్మాన్ని అవలంభించడం వలన మూఢ నమ్మకాలు అలాగే కొనసాగుతూ పెను ప్రమాదాలు సంభవించే అవకాశం మెండుగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రజా సం ఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునయ్య పేర్కొన్నారు. ఇదే విషయాన్ని తమిళనాడు రాష్ట్ర ప్రోగ్రెసివ్ రైటర్స్ నిర్వహించిన సనాతన నిర్మూలన సదస్సుకు హాజరైన తమిళనాడు డీఎంకే యువజన విభాగం కార్యదర్శి క్రీడల అభివృద్ధి శాఖా మంత్రి ఉదయనిధి స్టాలిన్ పాల్గొని స్పష్టం చేయడం హర్షదాయకమని ఆయన ప్రశంసించారు. బుధవారం ఆయన నెల్లూరు నగరంలోని భక్తవత్సల నగర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమిళనాడులో నిర్వహించిన సదస్సులో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడిన అంశాలను తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. పురాతన సనాతన ధర్మం ప్రకారం దంప తుల్లో భర్త చనిపోతే భార్యను బలవంతంగా అగ్ని గుండ ప్రవేశం చేయించడం, బాల్య వివాహాలు, జీవ బలులు తదితర కార్యక్రమాలను చేపట్టే వారని, అయితే వీటిని చాలా వరకు మార్పు చేయగలిగామన్నారు. సనాతన ధర్మంలో మార్పులు రావడం వలనే ఇవి సాధ్యమయ్యాయన్నారు. సమిష్టిగా బాధ్యతలు చేపట్టినప్పుడే ఇవి సాధ్యమవుతాయన్నారు. ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని వ్యతిరేకించలేమని కానీ నిర్మూలించవలసిందేనని సనాతన ధర్మం తిరోగమన సంస్కృతని చెప్పారు. ప్రజలను కులాల వారీగా విభ జించి మూఢ నమ్మకాల వైపు మళ్లించుతుందని, సమానత్వం, మహిళా సార్థకత, సనాతన ధర్మానికి వ్యతిరే కమని, ఈ మాటలన్ని సామాజిక బాధ్యతతో మాట్లాడడం జరిగిందన్నారు. అయితే మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తున్నటువంటి బీజేపీ నాయకులు, మత పీఠాధిపతులు వ్యతిరేకిస్తున్నారు. ఇదే బీజేపీ నా యకులు మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించితే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అందు వలన సామాజిక బాధ్యతతో సనాతన ధర్మంలో ఉన్న వివక్షతను చూపెట్టిన డీఎంకే యువ నాయకులు ఉదయనిధి స్టాలిన్‌కు సామాజిక ఉద్యమ అభివందనం తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు డక్కా చిరంజీవి, ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పాపారావు, షేక్ రఫి తదితరులు పాల్గొన్నారు.

## ఉదయనిధి స్టాలిన్ అవివేకి



**నెల్లూరు సెప్టెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** తమిళనాడు సినీనటుడు ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై అవాకులు చవాకులు పేలడాన్ని చూస్తూంటే అతను ఎంత అవివేకో ఇట్టే అర్థం చేసుకోవచ్చని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు ధ్వజమెత్తారు. బుధవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతిని కొత్తగా నిర్మాణం చేసిన లోక్‌సభ భవన ప్రారంభోత్సవానికి పిలవకపోవడం సనాతన ధర్మానికి ముడిపెట్టడం మాట్లాడడం ఆయన అవగాహన రాహి త్యానికి నిదర్శనమన్నారు. దేశచరిత్రలో ప్రథమంగా గిరిజన మహిళను రాష్ట్రపతిగా నిలబెట్టి గెలిపిం చిందెవరని ప్రశ్నించారు. ఈ కుహనా పార్టీలు ఎప్పుడైనా గిరిజనులకు ప్రాధాన్యం ఇచ్చిన దాఖలాలే లేవన్నా రు. అత్యున్నత పదవులు ఇచ్చినా ఇండియా పేరును మార్చి భారత్ అని మార్చితే అదేదో పెద్ద సమస్య అయినట్లు మాట్లాడుతున్న స్టాలిన్ బీజేపీ గురించి, నరేంద్రమోదీ గురించి ఏమి తెలుసన్నారు. ప్రధానమంత్రి ఏది మాట్లాడినా తప్పేనాని, మోదీ బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ గురించి మాట్లాడితే తప్పు పట్టడం తప్ప వాళ్ళకి వేరే అజెండా ఏదీ లేనట్లుందన్నారు. సోనియాగాంధీ మణిపూరు, హర్యానా రాష్ట్రాల్లో జరిగిన దాడులు గురించి మాట్లాడి రాజస్థాన్ విషయంలో ఎందుకు మాట్లాడరని ఆయన ప్రశ్నించారు. ప్రజలు అమాయకులు కాదని వారు అన్నీ గమనిస్తున్నారని మీలాంటి కుహనా పార్టీలకు తగు సమయంలో తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఆయనతోపాటు చచ్చాల ప్రసాద్ సమావేశంలో పాల్గొన్నారు.

## నూతన వధువరులకు కాకర్ల వివాహ బహుమతి



**ఉదయగిరి సెప్టెంబర్ 6ప్రభాతవార్త** ఉదయగిరి మండలం తిరుమాలపురం గ్రామానికి చెందిన లేటు చెడమల నరసింహులు ,బాలమ్మ కుమార్తె శ్రావణి వివాహానికి ఖర్చుల నిమిత్తం కాకర్ల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కాకర్ల సురేష్ తన సిబ్బందితో పదివేల రూపాయాలు నగదు అందజేశారు.నూతన వదువురులైన మదు,శ్రావణీలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎం వెంకటేశ్వర్లు,ఎస్ ప్రసాద్,సిహెచ్ కొండలరావు, ట్రస్టు ప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉదయగిరి జిల్లా సాధనకు చేయిచేయి కలుపుదాం



**ఉదయగిరి సెప్టెంబర్ 6ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి మండలం దాసరిపల్లి గ్రామంలో ఉదయగిరి జిల్లా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సాదన కమీటి నాయకులు డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతు ఉదయగిరి జిల్లా సాధనకోసం నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో రచ్చబండ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని జిల్లా సాధనకొరకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.ఉదయగిరిని జిల్లాను చేయాలన్న డిమాండ్ వినిపించాల్సిన సమయం ఆసన్నమైందని మనం మన స్వరాన్నిగట్టిగా వినిపించి మెట్టప్రాంతమైన ఉదయగిరిని జిల్లాను చేసుకోకపోతే అభివృద్దిలో వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఉదయగిరి నియోజకవర్గం ప్రజల ప్రోత్సహం సహాయ సహకారం సూచనలతోమలిదశ జిల్లా పోరాటాన్ని సాగిస్తున్నామని అన్నారు.తద్వారా పల్లెలలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను చైతన్య వంతులు చేయడమే తమ ధ్యేయమని తెలిపారు.ప్రజల మద్య జిల్లా అవ సరం,ప్రాధాన్యత గురించి చర్చలు జరగాలని వారు చెప్పారు. మాజీ ఎంపిటిసి షేక్ సుభాన్, షేక్ దస్తగిరి అహ్మద్, షేక్ గౌస్, షేక్ ఆలీ, వెంగల్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి,రమణయ్య, పాల్గొన్నారు.

## నూతన వధువు అఖిలకు ఆశీస్సులు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 6, ప్రభాతవార్త** మండలంలోని చుండి పంచాయతీ నందలి కాకర్ల వారిపాలెం నివాసి నల్లబోతుల వెంకటరావు -అ ం జలిల కుమార్తె నూతన వధువు అఖిలకు నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ బుధవారం తన ఆశీస్సులు అందచేశారు. వివాహ కా ర్యక్రమ సందర్భంగా ఆయన బుధవారం కాకర్ల పాలెం వెళ్లి నూతన వధువు అఖిలకు ఆశీర్వ దించారు. తెదేపా నేతలు బత్తిన వెంకటేశ్వర్లు,ఇంటూరి సిం హాద్రి,మీనుగ అంకయ్య, ముతకని హనుమంతరావు,నల్లబోతుల నరసింహం, నల్లబోతుల అంకయ్య తదితరులు ఉన్నారు.

## కావలి రూరల్ మండలంలో పలువురిని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రా మానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయ కులు కాటంగారి వెంకటేశ్వర్లు కుమారుడు శివకుమార్ ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి బుధవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానా యుడు వెళ్లి శివకుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే చిన్నపాళెం గ్రామానికి చెందిన వాయిల యాదగిరి ఉత్తరక్రియలలో మాలేపాటి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, నాయకులు సోమయ్యగారి రమణ, ఎల్లంగారి ప్రసాద్, మర్రి రవి, పామంజి గోవిందు, వాయిల ఏడుకొండలు, ప్రళయకావేరి సురేష్,వాయిల శ్రీను, చెంచంగారి శ్రీనివాసులు, ఆవుల యాకోబు, కాటంగారి వెంకట్రావు, అప్పాడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

**చేజర్ల,సెప్టెంబర్6,ప్రభాతవార్త:** చేజర్ల మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ కృష్ణ ఆల యాల్లో కృష్ణాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా కోటితీర్థం, చేజర్ల, ఆదూరుపల్లి, తూర్పుకంభం పా డు తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాలను సుందరంగా ప్రత్యేకంగా పూలతో అలంకరించి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం పలువురు చిన్నారులు శ్రీకృష్ణుని వేషధా రణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## వాటర్ ప్లాంట్ ప్రరంభించిన ఎమ్మెల్యే ప్రసన్న



**కొడవలూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, దామే గుంటగ్రామ పంచాయితీలోని చలి వేంద్రంగ్రామం నందు బుధవారం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ నిధుల నుండి 5లక్షల రూపాయలు మరియు లోకసభ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి నిదుల నుండి 2లక్షల రూపాలయలతో ఇవ్వటం జరిగిందిని తెలిపారు. ఈ 7లక్షల రూపా యలతో వాటర్ ప్లాంట్ చలివేంద్రంలో ప్రారంభించామన్నారు. ప్లాంట్ స్థల దాత గండవ రపు వెంకట సుబ్బారెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సరోజనమ్మ, ఎంపీపీ గాలి జ్యోతి, ఎంపీ టీసీ దామేగుంట మాజీ సర్పంచ్ చిమటా శేషగిరి, దామేగుంట హరిత, కొట్టే మల్లికార్జున, రామానాయుడు వెంకటేశ్వర్లు, వేటగిరి జనార్ధన్, అన్నం రాజశేఖర్, కీర్తి శ్రీనివాసులు, మండల కన్వీనర్ గంధం వేంకటశే షయ్య, సచివాలయం కన్వీనర్ కొండా శ్రీనివాసులురెడ్డి, మండల నాయకులు రంగారెడ్డి, ఇసనాక సునీ ల్‌రెడ్డి, కాకి సుమన్,వేమూరి వెంకటేశ్వర్లు అధికారులు ఆర్‌డబ్ల్యూఎస్ డీఇ,ఎఇ ఇరిగేషన్ ఎఇ పాల్గోన్నారు.

## కొనసాగుతున్న ఆలయ నిర్మాణ పనులు



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని కుటుంబ సభ్యుల సహకారంతో ఈ మహాయజ్ఞాన్ని దగ్గరుండి పనులు వేగవంతం అయ్యేలా దృష్టి సారించారు. ఇప్పటికే నూతన ఆలయ నిర్మాణ పనులు ఒక దశకు చేరుకున్నాయి. విజయదశమి పర్వదినం సందర్భంగా ఈ ఆలయ నూతన ధ్వజస్తంభ నిర్మాణ పనులు కుంభాభిషేక కార్యక్రమాలను చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా రాజమండ్రి, తదితర ప్రాంతాల నుంచి శిల్పులను తీసుకువచ్చి నూతనంగా ఆలయ ప్రహరీ చుట్టూ దశావతారాల బొమ్మలను ఆకర్షణీయంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దగ్గరుండి ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో జరిగే ఆలయ నిర్మాణ పనులను చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి చూసి తరిస్తున్నారు.

## చంద్రబాబుతోనే మహిళల ఆర్ధికాభివృద్ధి



**నెల్లూరు సెప్టెంబర్ 6, ప్రభాత'వార్త–వైద్యం** తెలుగుదేశం పార్టీ జా తీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డుతోనే మహిళలు ఆర్ధికంగా అభి వృద్ధిలోకి రాగలరని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం రూరల్ నియో జకవర్గ 26వ డివిజను పరిధిలోని జ్యోతినగర్‌లో బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రావడంతోనే 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు రూ.1500 వందలు, చదువుకునే ప్రతి బిడ్డకి ఏడాదికి రూ .15వేలు, ఏడాదికి మూ డు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. ఆ డివిజను కార్పొ రేటర్ బి సుప్రజ, పురుషోత్తంయాదవ్, గలాజు శివాచారి, అల్లాబక్షు, కృష్ణారెడ్డి, షణ్ముఖ పూర్ణిమ, ముది రాజ్, నరసింహయ్య,సుబ్బయ్య, కొమ్మి శంకరయ్య,మాధవి, విదయాకర్, రాజేష్,జావీద్, హరీష్‌రెడ్డి, రేణు,వి శ్రీని వాసులు, జుబేర్,హేమంత్, శాంతి,విజయ, తిరుపతి, చంద్ర,చిట్టిబాబు, సుబ్బరాజు పాల్గొన్నారు.

## పేదల మనసు దోచుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** పేదల మనసు దోచుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వెల్లడించారు. కొడవలూరు మండలం, దామే గుంటగ్రామ పంచాయితీలోని చలివేంద్రంగ్రామం నందు బుధవారం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విచ్చేశారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అనంతపురం జిల్లాలో రాయిదుర్గం భహిరంగ సభలో చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రజలు, పార్టీలకు అతీతంగా తిరిగి జగన్మోహన్‌రెడ్డికి పట్టం కడతారు అని పేర్కొన్నారు. సైకోగా మారింది నీవు చంద్రబాబు... జగన్మోహన్‌రెడ్డి కాదు. జగన్మోహన్‌రెడ్డి ప్రజలు మనసును దోచుకున్నాడు. కాబట్టి ప్రజలు 151 అసెంబ్లీ సీట్లు, 22 పార్లమెంట్ సీట్లు గెలిపించారని తెలిపారు. నాలుగున్నార సంవత్సర వైసీపీ పాలనలో పార్టీలకు అతీతంగా 2లక్షల కోట్ల రూపాయలకు సంక్షేమ పథకాలులు ఇచ్చి ఘనత భారతదేశ చరిత్రలో జగన్మోహన్‌రెడ్డిది అని వెల్లడించారు. నిన్ను ప్రజలు నమ్మె పరిస్థి లేదు చంద్రబాబు నాయుడు అని ఎదేవా చేశారు. జగన్మోహన్‌రెడ్డి చిటికెన వేలుకు పనికి రారు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ అని అన్నారు. చంద్రబాబు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు ఆశీర్వదం ప్రజలకు ఉంది అని తెలిపారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, జెడ్పీటీసీ సరోజనమ్మ, ఎంపిపి గాలి జ్యోతి,మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, సచివాలయం కన్వీనర్ కొండా శ్రీనివాసులు, మండల నాయకులు రంగారెడ్డి, ఇసనాక సునీల్‌రెడ్డి, కాకి సుమన్, వేమూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## బిసి హాస్టల్ వన్ వార్డెన్ సల్మాన్ రాజును సస్పెండ్ చేయాలి



**కావలి రూరల్,సెప్టెంబరు 6 ప్రభాతవార్త** మా మీద భౌతిక దాడికి దిగిన కావలి వెంగళరావునగర్‌లోని బిసి హాస్టల్ 1 వార్డెన్ సల్మాన్ రాజును వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యారంగ, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన జీపు జాత బుధవారం కావలి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్, హాస్టల్, కాలేజిలు, ఎపిఎస్‌డబ్ల్యు స్కూల్ హాస్టల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, సాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాలలో 600 మంది విద్యార్థిని, విద్యార్థులతో ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ బృందం నాయకులు మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఎం.వి.రమణలు మాట్లాడారు. కావలి వెంగళరావునగర్‌లో వున్న బిసి హాస్టల్ 1ను పరిశీలించడానికి వచ్చిన మా మీద వార్డెన్ సల్మాన్‌రాజు భౌతిక దాడికి దిగడం చాలా దారుణమన్నారు. విద్యారంగ సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకే ఈ జీపు జాత ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బిసి హాస్టల్ వార్డెన్ సల్మాన్‌రాజు గత ఐదు సంవత్సరాలు పైబడి ఇక్కడే విధులు నిర్వహిస్తున్నాడన్నారు. సల్మాన్‌రాజు అవినీతి అక్రమాలు విచ్చలవిడి స్థాయికి చేరాయన్నారు. గతంలో ఈ హాస్టల్‌లో 140 మంది విద్యార్థులు వుండేవారని ఈ సల్మాన్‌రాజు వార్డెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రస్తుతం 82కి పడిపోయిందన్నారు. దీనికి కారణం విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోవడమేనన్నారు.ప్రభుత్వ హాస్టల్ వార్డెన్‌గా వుండి రాత్రి సమయాల్లో మద్యాన్ని హాస్టల్‌కు తెచ్చుకొని మరి తాగుతున్నా బిసి వెల్ఫేర్ అధికారులు ఎందుకు ఆయనకు మద్దతు ఇస్తున్నారో అర్ధం కావడం లేదన్నారు. వెంటనే ఇలాంటి అవినీతి వార్డెన్‌పై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ జీపు జాత కావలి నుండి ఉలవపాడుకు బయలుదేరి వెళ్లింది.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు నరసింహం, హర్ష, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ, నరేంద్ర, జిల్లా కమిటీ సభ్యులు సుమన్, డివైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంగదాటి శ్రీను, చైతన్య, జిల్లా సహాయ కార్యదర్శి పెంచల నరసింహ, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ కావలి పట్టణ నాయకులు ఉదయ్, అజయ్, సాయి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయవృత్తికే గర్వకారణం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

### -ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి





**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** ఉపాధ్యాయ వృత్తిలో ఉండి భారత తొలి ఉపరాష్ట్రపతి అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులందరికి గర్వకారణమని ఎంఎల్‌సి పర్వతరెడ్డి .చంద్రశేఖర్‌రెడ్డి కొనియాడారు. అపస్మా ఆద్వర్యంలో కోవూరు,కావలి నియోజకవర్గం ఉపాధ్యాయులకు బుచ్చిరెడ్డిపాలెంలోని విజి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.ఈకార్యక్రమానికి అధ్యక్షులుగా అయుబ్‌ఖాన్ వ్యవహారించారు.అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగించా రు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. ఎ వృత్తిలోకి ఎవ్వరు వెళ్లాలన్నా ముందు గురువు దగ్గర విద్యాభ్యాసం చేయాల్సిందేనని ఆయన తెలిపారు. ప్రవేటు పాఠశాలల మద్య పోటి తత్త్వం ఉండేదని ఆపస్మా ఏర్పడిన తరువాత ప్రవేటు పాఠశాలలన్ని ఒక తాటిమీదికి వచ్చాయని అన్నారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యనందించినప్పుడు ఇన్స్యూట్‌కి మంచి పేరు వస్తుందని చెప్పారు.నేడు ప్రభుత్వ పాఠశాలలను కూడా ప్రభుత్వం అన్ని విధాలా తీర్చి దిద్దుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంకి పెద్ద పీట వేస్తున్నారని ఆయన తెలిపారు. ఇంతమంది ఉపాధ్యాయుల మద్య ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నేను ఎంఎల్‌సి అయినప్పటికి రోజుకి ఒక్క గంట అయినా విద్యార్థులకు పాఠం చెబితే బాగుంటుందన్న భావన ఉందని అన్నారు.అనంతరం అపస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నేతాజి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు నేలనూతలశ్రీదర్, కార్యదర్శి వెంకట్రామయ్య, సహకార్యదర్శి హరిబాబు, కోవూరు నియోజకవర్గం అద్యక్షులు దయాకర్‌రెడ్డి, కావలి నియోజకవర్గం అద్యక్షులు శివకుమార్‌లు తమ అమూల్యమైన సందేశం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ప్రవేటు పాఠశాలల విద్యారంగంలో 40 శాతం భూమిక పోషిస్తున్నాయని చెప్పారు. ప్రవేటు పాఠశాలల ఉపాధ్యాయులు తక్కువ వేతనంతో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు.ప్రవేటు పాఠశాలల వల్ల వేలాది మంది నిరుద్యోగలకు ఉపాధి దొరుకుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేకర్‌రెడ్డి ముఖ్య అతిధులు,ఎంఇఒ దిలీప్‌కుమార్ చేతులు మీదుగా 75 మంది ఉపాధ్యాయులు,కరస్పాండెంట్స్‌ని ఘనంగా సన్మానించారు.

## పేద ప్రజల అభ్యున్నతి కోసం ఐక్యతా విజయపథం యాత్ర




**కావలి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, ఉన్నతి కోసం,వారికి మెరుగైన జీవనోపాధిని పెంపొందించి ఆదాయాన్ని పెంచి పేదరికం నుండి విముక్తిని కలిగించాలన్న ఒక లక్ష్యంతో ఐక్యతా విజయపథం పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు ఐఎఎస్ అధికారి జి.ఎస్.ఆర్.కె.ఆర్. విజయకుమార్ తెలిపారు. తడ నుండి చేపట్టిన ఐక్యతా విజయపథం పాదయాత్ర 32వ రోజు బుధవారం కావలి పట్టణానికి చేరుకుంది. జెండా చెట్టు వద్ద వున్న డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో వున్న డాక్టర్ డి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జి.ఎస్.ఆర్.కె.ఆర్. విజయకుమార్ మాట్లాడారు. పేద ప్రజల జీవన శైలిని మెరుగు పరచాలని ఇప్పటికి 550 కిలోమీటర్లు నడుచుకుంటూ కావలి పట్టణానికి చేరుకోవడం జరిగిందన్నారు. నేను చూసిన ఎస్సీ,ఎస్టీ కాలనీలు ఈ జిల్లాలో చాలా దయనీయమైన పరిస్థితిలో వున్నాయన్నారు. గ్రామాలలోని ఎస్సీలు నూటికి నూరు శాతం పేదరికంలో నివస్తున్నారన్నారు.అభివృద్ధి చెందిన వారు పది శాతం వున్నా 90 శాతం మంది ఎస్సీలు పేదరికంలో మగ్గిపోతున్నారన్నారు. రాజ్యాంగం వచ్చిన తర్వాత 20 శాతం మంది ఎదిగారని మిగిలిన 80 శాతం దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. బిసి, మైనార్టీలు 60 శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారన్నారు. 10 నుండి 15 శాతం ఇతర వర్గాలలో కూడా పేదరికంలో వున్న పరిస్థితి వుందన్నారు. మొత్తం 70 శాతం ప్రజానీకం పేదరికంలో జీవిస్తున్నారని తెలిపారు. వారిని ఏ విధంగా విముక్తి కలిగించాలన్న ఆలోచనతో ఈ యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్నో ప్రభుత్వాలు రకరకాల పథకాలు ప్రవేశపెట్టినా పేదరికం విలయతాండవం చేస్తుందన్నారు. స్వాతంత్రం వచ్చిన 76 సంవత్సరాలలో ఎన్నో రకాల కార్యక్రమాల ద్వారా లక్షలాది నిధులు వెచ్చించినా కూడా 70 శాతంకు పైగా పేదరికంలో మగ్గుతున్నారని తెలిపారు. పేదవారికి ఇంత ధనాన్ని వెచ్చించినా పేదరికం నుండి ఎందుకు బయటపడలేకపోతున్నారో పేదలు ఆలోచించాలన్నారు. మనందరం పేదరిక నిర్మూలన కోసం నడుంబిగించాలని పిలుపునిచ్చారు. పేదలకు శాశ్విత పరిష్కారం చేసే నాయకులు లేరని పేదల నుండి నాయకత్వాన్ని పెంపొందించాలన్నారు. పేదలను విజయపథంలో నడిపించే వేదిక ద్వారా పేదరిక నిర్మూలన కోసం నడుంబిగించడం జరుగుతుందన్నారు. పేదరిక విముక్తి కోసం మనమందరం కలిసి కృషి చేద్దామని ఎలాంటి పోరాటానికైనా సిద్దం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, గంధం ప్రసన్నాంజనేయులు, ఆర్‌విడిఎస్ వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి గంగాధరమ్మకు నివాళులర్పించిన డాక్టర్ నాయుడు



**కావలి రూరల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** కావలిలోని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ నందు బుధవారం కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు సతీమణి స్వర్గీయ లక్ష్మిగంగాధరమ్మ 13వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, డాక్టర్ ఎన్.శివకుమార్, డాక్టర్ నరేంద్రబాబు, డాక్టర్ షేక్ అక్బర్‌షా, షేక్ మస్తాన్, షేక్ ఖాదర్‌బాషా, వైద్యశాల పిఆర్వో ఆనంద్, వైద్యశాల సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## నేడు ప్రసన్న లక్ష గడపల కార్యక్రమం



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామంలో గురువారం లక్ష గడపల విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. ఈ లక్ష గడపల విజయోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 7వ తేది సాయంత్రం నిర్వహించడం జరుగుతుందని , ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## గిలకపాడులో బాబు షూరిటీ..భవిష్యత్‌కు గ్యారెంటీ

**గిలకపాడు(రాపూరు), సెప్టంబరు06ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ఆధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకుబుధవారం రాపూరు మండలంలోని గిలకపాడు గ్రామంలో వెంకటగిరి మాజీ ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బాబు షూరిటీ..భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఏమ్మెల్యేకురుగోండ్ల రామకృష్ణ భవిష్యత్‌కు గ్యారెంటీ..ఇది బాబు గ్యారెంటీ ద్వారా ఒక్కో కుటుంబానికి వివిధ పథకాల ద్వారాఅందించే పథకలను వివరించారు. ప్రజలతో కలసి ప్రజా వేదిక ఏర్పాటు చేసి సిగ్నేచర్ బోర్డు ఏర్పాటు చేసి నో క్రైమ్‌నో కరప్షన్, నో వైసిపి అని సంతకాలు సేకరించారు. రాష్టంలో వైసిపి పాలనలో ఆరాచక పాలన జరుగుతుందనిదీనిని నిర్మూలించాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాలని ఆయన తెలిపారు. రాష్టంలోఅభివృద్ధి కుంటుపడిందని,దీనిని సరిదిద్దగలగిన పార్టీ తెలుగుదేశం పార్టీయే నని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు జన్ని రమణయ్య,రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయుకులు కోండ్లపూడిరాఘవ రెడ్డి, పచ్చిగళ్ల రత్నం, కేతా శ్రీనివాసుల రెడ్డి,పెద్ద ఎత్తున మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఉదయగిరిలో ఓటర్ల రివెరిఫికేషన్



**ఉదయగిరి సెప్టెంబర్ 6ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలో గతంలో తొలగించి ఓట్ల రీవెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు,ఉదయగిరి, రెండు నియోజకవర్గాల ప్రత్యేకాధికారి ఎం.సుధాకర్ బుధ వారంపట్టణంలోని యూనియన్‌రోడ్డు, శివాలయంబజార్, సినిమాహాల్ సెంటర్,మార్కెట్ సెంటర్,తదితర ప్రాంతాలలో ఓట్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తొల గించబడిన ప్రతి ఓటు ఇంటికి వెళ్లి స్వయంగా పరిశీలించి సరైన ధృవపత్రాలు కలిగి వున్న వారికి ఓటు హక్కు ఖచ్చితంగా కలిపిస్తామని చెప్పారు.సరైన ధృవపత్రాలు కలిగి ఓట్లు తొలగించబడిన వారు ఎటువంటి ఆందోళన చెందవల్సిన అవసరం లేదని అన్నారు.ఈకార్యక్రమంలో ఉదయగిరి రెవిన్యూ సిబ్బంది,సంబందిత సచివాలయ పోలీస్,సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## బుచ్చిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో స్దానిక గిరిజాహాల్ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానందా యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో నెల్లూరు కమీటి అద్యక్షులు సురమౌళి సమక్షంలో బుచ్చి నగర ప్రబోద సేవా సమితి యందు జ్ఞాన వేదిక సభ్యులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఋత్వికులు ,భక్తులు శ్రీ మద్భగవద్గీత సామూహిక పారాయణం,గీతా ప్రచారకులతోఆద్మాత్మి సందేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్దలతో శ్రీకృష్ణ భగవానుడ్ని పూజించారు. భక్తులకు తీర్ద ప్రసాద వితరణ చేశారు. భక్తి బుక్‌స్టాల్ ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టర్ వైసిపి మండల యువత అద్యక్షులు చిరమణ సురేష్‌బాబు, రాకాషి కృష్ణా, శ్రీనివాసులు, వేనేటి వెంకటరమణ, ఏడుకొండలు, ప్రదీప్, తదితరులు పాల్గోన్నారు.

## ఎన్నికలు వస్తే చంద్రబాబుకి,పవన్‌కళ్యాణ్‌కి ప్రజలు గుర్తుకు వస్తారు



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** నాలుగున్నార సంవత్సరాలుగా కనబడి ప్రజలు చంద్రబాబు నాయుడుకి,ఆయన దత్తపుత్రుడికి ఇప్పుడు గుర్తుకు వచ్చారని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించారు. ఎంపిడిఒ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన నూతన పెన్షన్ల పం పీణి కార్యక్రమంలో ఆయన మా ట్లాడుతు కరోనా కష్టకాలంలో చంద్రబాబునాయుడు ఇల్లు వదలి బయటకు రాలేదని విమర్శించారు. వైసిపి ఎంపిలు, మంత్రులు, ఎమ్మె ల్యేలు,సచివాలయం సిబ్బంది,వాలింటరీలు, అధికారులు ప్రాణాలకు తెగించి ప్రజల్ని కాపాడుకున్నారని అన్నారు. తెలుగుదేశం హాయంలో ఎవ్వరైనా మృతి చెందితే వారి స్దానంలో మరొక పెన్షన్ ఇచ్చేవారు. ఎమ్మెల్యేలు సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి అని ఆయన చెప్పారు. జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన అప్పటి నుండి అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.రాష్ట్రం ఆర్దికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కున్నా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు,కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమపథకాలు అందజేశారు.నాలుగున్నార సంవత్సరాలలో 2 లక్షల కోట్లు సంక్షేమపథకాలు అందజేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కింది. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రభుత్వ కార్యాలయం చుట్టు పెన్షన్ కోసం ఉదయం నుండి సాయిం త్రం వరకు పెన్షన్ కోసం వేచి వుండాల్సిన పరిస్థితి ఉండేది.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సూర్యోదయంకి ముందే వాలింటర్లు పెన్షన్ ఇంటికి తెచ్చి ఇస్తున్నారు. బుచ్చి టౌన్‌కి కొత్తగా 609 పెన్షన్లు మంజూరు అయ్యాయి. ప్రతి నెల 3 కోట్ల రూపాయాలు పెన్షన్లకు అందజేస్తున్నాం.ఎప్పుడు అయినా తెలుగుదేశం హాయంలో ఇన్ని పెన్షన్లు ఇచ్చారా అని ఆయన ప్రశ్నిం చారు.బారతదేశంలో ఏరాష్ట్రంలో కూడా మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చినన్ని సంక్షేమ పథకాలు ఎవ్వరైనా ఇచ్చారా ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. గడగడపకు కార్యక్రమంలో నేను నియోజకర్గంలో ప్రతి గడపకు వచ్చాం. సంక్షేమపథకాలు చదువుతుంటే చాలా అశ్చర్యం వేసింది. ప్రజలు ఒక్కసారి ఆలో చించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని,నన్ను రానున్న ఎలక్షన్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈసందర్భంగా నూతనంగా మంజూరు అయిన పెన్షన్లు అందజ ేశారు.ఈకార్యక్రమంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, తహసిల్దారు సుధీర్‌బాబు,ఎంపిడిఒ పెంచలశ్యామ్, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్,కౌన్సిలర్ షేక్ షకిలాబేగం, కౌన్సిలర్ చీరల ప్రసాద్ యాదవ్, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండలపార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,మోర్ల మురళీ,కౌన్సిలర్లు పఠాన్ నస్రీన్,కో ఆప్షన్ మెంబర్ ఇర్షాద్, కె.యానాదిరెడ్డి, రాచూరు సత్యనారాయణ, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ,కంఠా అనంతరమ్మ,చలంచర్ల శ్రీదేవి, శివకుమార్‌రెడ్డి, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్,రేబాల నాయకులు దయాకర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, కృష్ణారెడ్డి,నాగసుబ్బారెడ్డి,పఠ్రిబాబు,కౌన్సిలర్ నాగరాజు పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, పలు పంచాయితీ సెక్రటరీలు,సచివాలయం సిబ్బంది,వాలింటరీలు పాల్గోన్నారు.

## జిల్లా స్ధాయిలో బాలుర ఉన్నతపాఠశాల కీర్తి



**వింజమూరు,సెప్టెంబర్6,ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా స్థాయిలో వింజమూరు బాలుర ఉన్నతపాఠశాల కీర్తిని ప్రధా నోపాధ్యాయులు సి.హెచ్. మాల కొండయ్య, సైన్స్ ఉపాధ్యాయుడు షే క్ అబ్దుల్ సలాంలు చాటారు. మంగ ళవారం జరిగిన గురుపూజోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యా యులుగా సి.హె చ్.మాలకొండయ్య, ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయుడుగా అబ్దుల్ సలాంలుజిల్లా కేంద్రంలో జరిగిన గురువుల సన్మానసభలో అరుదైన గౌరవం దక్కించు కున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా మాలకొండయ్య బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విద్యార్థులు 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో ఎన్‌ఎంఎంఎస్ పరిక్షల్లో ఇతర టాలెంట్‌టెస్ట్ పరిక్షల్లో రాష్ట్ర, జిల్లా స్థాయి ల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేశారన్నారు. కొన్ని సంవత్స రాలుగా ఎన్‌ఎంఎంఎస్ పరిక్షల్లో ఎంపికయ్యేలా అబ్దుల్ సలాం నేతృత్వంలో ఇతర ఉపాధ్యాయుల సహ కారంతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ప్రతి ఏటా జిల్లా స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించడంతోపాటు పాఠశాల కీర్తిని నలు దిక్కులా చాటిచెబుతున్నారు.

